# 'ప్రభుత్వ' విద్యార్థుల హవా

నిర్మల్ అర్బన్/సారంగాపూర్/పెంబి/దిలావర్‌పూర్/దస్తురాబాద్/కుబీర్/లక్ష్మణ చాంద/భైంసా/కుంటాల/లోకేశ్వరం, ఏప్రిల్ 24 : ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థులు ప్రతిభ చూపారు. కొన్ని చోట్ల వందకు వంద శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. నిర్మల్ జిల్లాలోని 11 కేజీబీవీల్లో 89 శాతం ఉత్తీర్ణత సాదించినట్లు ఇన్‌చార్జి సెక్టోరియల్ అధికారి సలోమి కరుణ తెలిపారు. ఫస్టియర్‌లో 86 శాతం.., సెకండియర్‌లో 92 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. సారంగాపూర్ మండలం జామ్ బాలికల గురుకుల విద్యాలయం విద్యార్థిను సత్తాచాటారు. ఫస్టియర్‌లో 77.., సెకండియర్ 78 మంది 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ బైపీసీ విభాగంలో శ్రీనిత 419, ఎంపీసీలో నీరజ 454.., సెకండియర్‌లో ఎంపీసీ విభాగంలో గంగాసాగరకు 971, బైపీసీలో చంద్రిక 970 మార్కులు సాధించారు. అలాగే జామ్ కేజీబీవీలో 96.5 ఉత్తీర్ణత నమోదైంది. సారంగాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్టియర్‌లో 153 మందికి 87.., సెకండియర్‌లో 161 మందికి 107 మంది విద్యార్థులు పాసయ్యారు. ఈ ఏడాదే ఇంటర్ అడ్మిషన్స్ కల్పించి తరగతులు ప్రారంభించుకున్న పెంబి మండలం మందపల్లి కేజీబీవీలో 12 మందికి 12 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. దిలావర్‌పూర్‌లోని కేజీబీవీలో ఫస్టియర్‌లో 61 మందికి 57.., సెకండియర్‌లో 65 మందికి 64 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ అపర్ణ తెలిపారు. నీతిష (ఎంపీసీ) 935, సవీజ్ఞ(బీపీసీ) 892 మార్కులు సాధించారు. దస్తురాబాద్ కేజీబీవీలో 100 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఎస్‌వో తిరుమల తెలిపారు. ఫస్టియర్‌లో 63 మంది, సెకండియర్‌లో 57 మంది పాసైనట్లు చెప్పారు. ఫస్టియర్‌లో ఎన్ రిశిత 446(ఎంపీసీ), వీ మహిత(బైపీసీ) 391.., సీహెచ్ సౌమ్య(ఎంపీసీ) 949, పీ ప్రగతి కుమారి (బైపీసీ) 937 మార్కులు సాధించినట్లు వెల్లడించారు. కుబీర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్టియర్‌లో 139 మందికి 128 మంది (92 శాతం).., సెకండియర్‌లో 182 మందికి 179 మంది (97 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో కే రాజేశ్ 455, ఎల్ అనుష్క 452.., బైపీసీలో కే శివాని 402, ఎస్ రుక్మిణి 401, శివాని 400.., సెకండియర్ ఎంపీసీలో పీ పల్లవి 934, ఏ ఆదర్శ్ 913, బైపీసీలో జే సత్యపాల్ 961 మార్కులు సాధించారు. లక్ష్మణచాంద కేజీబీవీలో 96.22 శాతం ఉత్తీర్ణత నమోదైంది. సెకండియర్‌లో 53 మందికి 51 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో రాధిక 907, శైలు 852, అశ్విని 845, బైపీసీలో రక్షత 972, అర్శియా 972, అక్షయ 926.., ఫస్టియర్ ఎంపీసీలో రాఘవి 432, వెన్నెల 422, శ్రీనిధి 416, బైపీసీలో శైలజ 400, సాత్విక 395, సోనీ 384 మార్కులు సాధించారు. భైంసా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (ఉర్దూ మీడియం) సెకండియర్ విద్యార్థి అదీబా నాజ్ (ఎంపీసీ) 985, అల్ఫినా బేగం (బైపీసీ) 969, సౌమ్య (హెచ్‌ఈసీ) 931.., ఫస్టియర్‌లో తుబాతైరీం (ఎంపీసీ) 453, అపీరా తజీన్ (బైపీసీ) 431, అయేష (హెచ్‌ఈసీ) 453 మార్కులు సాధించారు. కుంటాల ప్రభుత్వ ఆదర్శ జూనియర్ కళాశాల విద్యార్థులు పొట్ట అంకిత (ఎంపీసీ) 974, సౌమ్య (బైపీసీలో) 963, శివ నందిని (ఎంఈసీ) 948, జే తేజస్విని (సీఈసీ) 912 మార్కులు సాధించగా, 94 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్ తెలిపారు. లోకేశ్వరం ప్రభుత్వ కళాశాలలో ఫస్టియర్‌లో 68 శాతం, సెకండియర్‌లో 81 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్‌లో కార్తికేయ (ఎంపీసీ) 447, పీ శ్రావణి (బైపీసీ) 373, పీ శివాని (సీఈసీ) 347.., సెకండియర్ డీ మానుష (ఎంపీసీ) 913, ఓ ప్రవళిక (బైపీసీ) 852, మీర్జా సోహెల్ బేగ్ (సీఈసీ) 572 మార్కులు సాధించారు.

### రాష్ట్రస్థాయి ర్యాంకులు..

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 24 : నిర్మల్ పట్టణంలోని సోఫినగర్ గురుకుల కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపాల్ నీరడి గంగాశంకర్ తెలిపారు. ఫస్టియర్ ఎంపీసీలో సుప్రియ 467, అవంతిక 466, శ్రావణి, హర్షవీణ, పల్లవి 465, సింధూజ, కీర్తన 464, తేజస్విని 463.., బైపీసీలో పుష్ప, ఐశ్వర్య, అంజలి 437, శ్రీజ, అస్మిత 436, అన్విత, సౌమ్య 433 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. సెకండియర్ బైపీసీలో ఉమ 989, అమృత 988, రక్షిత 986, సంస్కృత 981, రవీణ 980.., ఎంపీసీలో ఆకాంక్ష 990, చరణ్య 988, మనీష 985, శ్రీనిధి 983, ప్రియాంక 982 మార్కులు సాధించినట్లు తెలిపారు.

### ఆదిలాబాద్ జిల్లాలో..

బోథ్/జైనథ్/ఇంద్రవెల్లి/తాంసి, ఏప్రిల్ 24 : బోథ్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో సెకండియర్ బైపీసీలో 79 మంది విద్యార్థినులకు 78 మంది ఏ గ్రేడ్, ఒకరు బీ గ్రేడ్ సాధించి, వందశాతం ఉత్తీర్ణత పొందారు. ఫస్టియర్‌లో 79 మందికి గాను 78 ఏ గ్రేడ్, ఒకరు బీ గ్రేడ్ సాధించారు. జైనథ్‌లోని కేజీబీవీలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ వీణ కుమారి తెలిపారు. సెకండియర్ సీఈసీలో కే స్ఫూర్తి, ఎంపీహెచ్‌డబ్ల్యూ ఎస్ అంజలి, ఫస్టియర్‌లో సీఈసీలో స్వప్న, ఎంపీహెచ్‌డబ్ల్యూ జీ మేఘన టాపర్లుగా నిలిచారని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో సెకండియర్‌లో 145 మందికి 142 మంది (92 శాతం).., ఫస్టియర్‌లో 157 మందికి 135 మంది (86 శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ జావిద్ అహ్మద్ తెలిపారు. సెకండియర్‌లో ఎంపీసీలో బీ కల్పన 973, ఏ రీచ 972, టీ సృష్టి 970, జీ వైశాలి 970, బైపీసీలో పీ సాయిచరిత 980, కే కార్తీక 954, ఆర్ అక్షిత 940, బీ కావేరి 938, సీఈసీలో చిట్యాల స్వాతి 803, ఎంఈసీలో జీ మణిదీప్ 838, ఎస్ అంకుష 815, ఎస్ స్వాతిక 804 మార్కులు సాధించారు. ఇంద్రవెల్లి మండలం ముత్నూర్ గురుకులంలో ఫస్టియర్‌లో 75 మందికి 74 మంది.., సెకండియర్‌లో 71 మందికి అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సాయిప్రియ తెలిపారు. సెకండియర్‌లో సీహెచ్ ప్రీతి (బైపీసీ) 946, వెన్నెల (ఎంపీసీ) 921 మార్కులు సాధించారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్టియర్‌లో 122 మందికి 72.., సెకండియర్‌లో 145 మందికి 114 మంది ఉత్తీర్ణత సాధించారని, సెకండియర్‌లో పవార్ స్వప్న (బైపీసీ) 915 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ధన్‌రాజ్ తెలిపారు. తాంసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 77 శాతం ఉత్తీర్ణత నమోదైంది. 61 మందికి 54 మంది విద్యార్థులు (ఒకేషనల్) ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్‌లో ఇప్ప రిశ్విత 335, సెకండియర్‌లో కడప అంజు 925 మార్కులు సాధించారు. ఈదుల్లా సవర్గాం గురుకుల పాఠశాలలో ఫస్టియర్‌లో 49 మందికి 47.., సెకండియర్‌లో 69 మందికి 69 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ అస్మతి తెలిపారు.

## ఆదివాసుల చైత్రమాసం పూజలు


ఇంద్రాదేవికి పూజలు చేస్తున్న ఆదివాసులు

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 24 : మండలకేంద్రంలోని ఇంద్రాదేవి ఆలయంలో ఆదివాసీ గిరిజనులు చైత్రమాసం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. బుధవారం మండలంలోని హీరాపూర్, పాకిడిగూడ, కోపర్‌గడ్, పెందూర్‌గూడ, హల్‌గట్‌పూర్, జెండాగూడ గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజనులు కుటుంబ సమేతంగా ఇంద్రాదేవి ఆలయానికి తరలివచ్చి చైత్రమాసం మొక్కులు చెల్లించుకున్నారు.

## 108లో ప్రసవం..


108లో అప్పుడే పుట్టిన బిడ్డను చూపుతున్న ఈఎంటీ లక్ష్మణ్

కుబీర్, ఏప్రిల్ 24 : కుబీర్ మండలం కస్ర గ్రామానికి చెందిన సువర్ణ బుధవారం 108లోనే ప్రసవించింది. పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. వివరాల్లోకి వెళితే.. సువర్ణకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. వాహనంలో భైంసా దవాఖానకు తరలిస్తుండగా, మార్గ మధ్యంలో నొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో ఈఎంటీ లక్ష్మణ్ అంబులెన్స్‌లోనే ప్రసవం చేశాడు. తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారని తెలిపారు.

## ముగిసిన జాతీయ సెమినార్

భైంసా, ఏప్రిల్ 24 : పట్టణంలోని జీఆర్పీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల జాతీయ సెమినార్ బుధవారంతో ముగిసింది. అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌లో వివిధ యూనివర్సిటీల రీసెర్చి స్కాలర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. ముథోల్ ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త కార్తీక్ ముఖ్య అతిథిగా హాజరై, వ్యవసాయంలో నూతన పద్ధతులు, ఇతర అంశాలపై సెమినార్‌లో వివరించారు. అలాగే వివిధ యూనివర్సిటీలకు చెందిన విద్యార్థులు ఆన్‌లైన్ వేదికగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం సుధాకర్, అర్థశాస్త్రం విభాగం అధ్యాపకులు ఎం సరస్వతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాణ్యమైన సేవలందించాలి

భైంసా, ఏప్రిల్ 24 : విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకుంటూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని ఎస్ఈ జైవంత్ రావ్ చౌహాన్ అన్నారు. పట్టణంలోని రాహుల్‌నగర్‌లో బుధవారం భైంసా, బాసర సబ్ డివిజన్ పరిధిలోని ఉద్యోగులు, సిబ్బందికి అవగాహన, శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ శాఖ సీఎండీ కే వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు నివారించడంతో పాటు, కార్మికులకు నైపుణ్య శిక్షణ అందించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. సిబ్బంది క్షేత్ర స్థాయిలో పనిచేసేటప్పుడు ఎర్త్ రాడ్ వినియోగించాలని, అలాగే విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ శ్రీనివాస్ రెడ్డి, ఏడీఈ ఆదిత్య, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.



రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు ఎండిపోవడంతో ఖాళీగా ఉన్న గుంతలు


నిప్పు తగలడంతో ఎండిపోయిన మొక్కలు

# నాటారు.. మరిచారు.. మిగిల్చారు..

- తిమ్మాపూర్‌లో ఎండిపోయిన మొక్కలు
- రక్షణ మరిచిన అధికారులు
- ఆఖరుకు ఖాళీగా మిగిలిన గుంతలు..

*భైంసా పట్టణం నుంచి నిర్మల్ వెళ్లే రహదారిలో తిమ్మాపూర్ గ్రామం వద్ద రోడ్డుకు ఇరువైపులా వేల రూపాయలు ఖర్చు చేసి నాటిన మొక్కలు పోషణ కరువైంది. ఫలితంగా మొక్కలు ఎండిపోయి.. హరితహారం లక్ష్యం నీరుగారింది. ఇక్కడ మొక్కలు నాటారు.., రక్షణ మరిచారు.., గుంతలు మాత్రం మిగిల్చారు.. అనేలా ఉంది పరిస్థితి. గత సీజన్‌లో మొక్కలు నాటారు. వాటికి రక్షణగా ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేశారు. అయితే మొక్కల మధ్య పిచ్చిమొక్కలను తొలగించకపోవడంతో ఇటీవల నిప్పంటుకొని ఎన్నో మొక్కలు ఎండిపోయాయి. వర్షాకాలంలో నాటిన మొక్కలన్నీ ఎండిపోయి, ప్రస్తుతం గుంతలు మాత్రమే మిగిలాయి. మొక్కల నిర్వహణ ఎవరూ పట్టించుకోవడం లేదని, అధికారుల నిర్లక్ష్యంతో ఇలా జరిగిందని స్థానికులు వాపోతున్నారు.* - భైంసాటౌన్, ఏప్రిల్ 24

## జొన్నలను కొనుగోలు చేయాలి


బోథ్ మార్కెట్ యార్డులో జొన్నలను పరిశీలిస్తున్న బొర్రన్న

బోథ్, ఏప్రిల్ 24: జిల్లాలో రైతులు పండించిన జొన్నలను ఎటువంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం బోథ్‌లోని మార్కెట్ యార్డులో జొన్నల కొనుగోలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మార్క్‌ఫెయిడ్, సహకార సంఘాల ద్వారా చేపడుతున్న కొనుగోళ్లలో ఎకరానికి 8.85 క్వింటాళ్ల వరకు మాత్రమే కొనుగోలు చేస్తామనే నిబంధన పెట్టడం సరికాదన్నారు. రైతులు, కౌలు రైతులు, పోడు భూములున్న రైతుల వద్ద ఉన్న జొన్నలంటిని కొనుగోలు చేయాలన్నారు. ఆయన వెంట రామకృష్ణ, కిసాన్ మిత్ర ఫీల్డ్ కో ఆర్డినేటర్ ఎస్కే షారుఖ్, భూమారెడ్డి, భూమన్న, ముస్తాఫా. రైతులు ఉన్నారు.

## పాలిసెట్ అప్లికేషన్‌కు దరఖాస్తులు

ఎదులాపురం, ఏప్రిల్ 24 : పాలిసెట్ 2024 అప్లికేషన్ చివరి 28 తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని సంజయ్ గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ , పాలీసెట్ జిల్లా సమన్వయకర్త పి.భరద్వాజ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30వ తేదీ వరకు రూ.100, మే 20 తేదీ వరకు రూ.300 ఆలస్య రుసుముతో అన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. మే 24న పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు.

## మిషన్ భగీరథ నీళ్లు బంద్


ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న కిసాన్‌గల్లి వాసులు

భైంసా, ఏప్రిల్ 24 : నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని కిసాన్‌గల్లిలో మిషన్ భగీరథ (మున్సిపాలిటి) నీటి సరఫరా మూడు రోజుల నుంచి రాకపోవడంతో ప్రజలు తాగునీటికి అవస్థలు పడుతున్నారు. దీంతో బుధవారం కిసాన్ గల్లివాసులు రోడ్డుపై ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. నీళ్లు రాని సమయంలో ప్రత్యామ్నాయ తాగునీటి వ్యవస్థ లేకపోవడంతో కష్టాలు తప్పడం లేదన్నారు. వెంటనే రోజు మాదిరిగానే మున్సిపాలిటీ కులాయి నీరు వదలాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకుని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పట్టణ సీఐ రాజారెడ్డి సముదాయించడంతో నిరసన విరమించారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలి


భగీరథ నీటి సరఫరాను పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ చంద్రమోహన్

నార్నూర్, ఏప్రిల్24 : మిషన్‌భగీరథ నీటి సరఫరాలో నిర్లక్ష్యం చేయొద్దని తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ చంద్రమోహన్ సిబ్బందికి సూచించారు. బుధవారం మండలంలోని జామడ, గంగాపూర్, తాడిహత్నూర్,మాన్కాపూర్,రాజుల్‌గూడతో పాటు పలు గ్రామాల్లో సందర్శించారు. మిషన్‌భగీరథ నీటి సరఫరాను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా నిత్యం సరఫర అయ్యేవిధంగా చూడాలన్నారు. ఎక్కడైన మరమ్మతులు ఉంటే తక్షణమే సరి చేసి నీటి సరఫరా చేయాలన్నారు. ఈయన వెంట ఏఈ సుభానీ, సిబ్బంది తదితరులున్నారు.

## చెట్లు నరికితే చర్యలు


ప్రజలతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

కుంటాల, ఏప్రిల్ 24 : అనుమతులు లేకుండా చెట్లు నరికితే చర్యలు తప్పవని నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ హెచ్చరించారు. కుంటాల మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఓ చెట్టును పంచాయతీ సిబ్బంది నరికివేయడంతో సమాచారం అందుకున్న ఆయన ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ ఘటనపై పూర్తి నివేదికను అందజేయాలని మండల అధికారులను ఆదేశించారు.

## సాధారణ పరిశీలకుడిగా రాజేంద్ర విజయ్

ఎదులాపురం, ఏప్రిల్ 24: ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకుడిగా రాజేంద్ర విజయ్(2010 ఐపీఎస్ బ్యాచ్)ను బుధవారం ప్రభుత్వం నియమించింది. జిల్లాకు వచ్చిన ఆయనకు ఎన్నికల అధికారి రాజర్షి షా, ఎస్పీ గౌస్ ఆలం, ఐటీడీఏ పీవో ఖుష్భూగుప్తా, ట్రైనీ కలెక్టర్లు వేర్వేరుగా స్వాగతం పలికారు. ఫిర్యాదులు, సందేహాల కోసం 85238 76384ను సంప్రదించలన్నారు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పెన్ గంగా గెస్ట్ హౌస్‌లో సంప్రదించవచ్చని సాధారణ పరిశీలకుడు తెలిపారు.

## నాణ్యత మేరకు పనులు

కుంటాల, ఏప్రిల్ 24 : మండలంలోని విట్టాపూర్ ప్రాథమిక పాఠశాల, కుంటాల జడ్పీ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చేపడుతున్న తాగునీటి సరఫరా, మూత్రశాలల మరమ్మతులు, ఫ్లోరింగ్ పనులను బుధవారం పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శంకరయ్య పరిశీలించారు. సంబంధిత పనులను నాణ్యతా ప్రమాణాల మేరకు పూర్తిచేస్తామని అన్నారు. ఇక్కడ విట్టాపూర్ ఏఏపీసీ చైర్ పర్సన్ లక్ష్మి, డీఈ సురేశ్, కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## మినహాయింపు ఇవ్వాలి

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 24 : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్నికల సంఘం గతంలో ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం చిన్నపిల్లలు ఉన్న తల్లులు, గర్భిణులు, దివ్యాంగులు, ఉద్యోగ విరమణకు దగ్గరగా ఉన్న, ప్రత్యేక అవసరాలు ఉన్న ఉపాధ్యాయులకు ఎన్నికల విధులు, శిక్షణ నుంచి ప్రత్యేక మినహాయింపు ఇవ్వాలని కోరుతూ బుధవారం ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం నాయకులు డీఈవో రవీందర్ రెడ్డికి వినతి పత్రం అందించారు. సంఘ అధ్యక్షప్రధాన కార్యదర్శులు భూమన్న యాదవ్, లక్ష్మణ్ మాట్లాడారు. పెరుగుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని, శిక్షణ సమయంలో ఉపాధ్యాయులకు పూర్తిస్థాయి వసతులు కల్పించాలని, ఎన్నికల విధులకు ఇచ్చే రెమ్యునరేషన్‌ను పెంచాలని కోరారు.

## హోంగార్డ్ అరెస్ట్

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 24 : మోసం చేసి బెదిరింపులకు పాల్పడి తప్పించుకొని తిరుగుతున్న హోంగార్డు షమీయుల్లాఖాన్ (షకీల్)ను బుధవారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ సీఐ అనిల్ కుమార్ తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో ట్రాఫిక్ హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న షమీయుల్లాఖాన్ (షకీల్) పలువురితో పరిచయం పెంచుకొని అతి తక్కువ ధరకే భవన నిర్మాణ సామగ్రి ఇప్పిస్తామని పలువురి నుంచి లక్షల రూపాయలు తీసుకొని మోసం చేశాడు. బాధితుల ఫిర్యాదు మేరకు ఇటీవల కేసు నమోదు కావడంతో పోలీసులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకొని రిమాండ్‌కు తరలించారు.

## అడవి పంది దాడిలో ఒకరికి తీవ్రగాయాలు

ఇంద్రవెల్లి, ఏప్రిల్, 24 : మండలంలోని ఇంద్రవెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని భీంనగర్‌కు చెందిన కంజె బాలాజీపై అడవిపంది దాడి చేయడంతో తీవ్రగాయాలయ్యాయి. బుధవారం కుటుంబీకులు, రైతు సోమాసే కిషోర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం భీంనగర్‌కు చెందిన రైతు కంజె బాలాజీ యాసంగితో సాగు చేసిన పంటలో మంగళవారం సాయంత్రం వ్యవసాయ పనులు చేస్తుండగా అడవిపంది దాడి చేసి తీవ్రంగా గాయపర్చింది. దీంతో కుటుంబీకులు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రవేట్ దవాఖానకు తరలించి మెరుగైన వైద్యం అందించారు.

## ముగిసిన కుస్తీ పోటీలు


బండరాయి ఎత్తిన యువకుడు

కుంటాల, ఏప్రిల్ 24 : హనుమాన్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో గ్రామస్తులు నిర్వహించిన కుస్తీ పోటీలు బుధవారంతో ముగిశాయి. విజేతలకు బహుమతులు అందించారు. అంతకుముందు గ్రామంలోని శ్రీ మహాదేవి ఆలయం వద్ద బండరాయి ఎత్తే పోటీల్లో యువకులు పాల్గొని, తమ బల ప్రదర్శనను నిరూపించుకున్నారు.

## బాధిత కుటుంబానికి సాయం


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న సీడీపీవో నాగమణి

దిలావర్‌పూర్, ఏప్రిల్ 24 : దిలావర్‌పూర్ అంగన్‌వాడీ కేంద్రంలోని ఆయా ముత్తవ్వ.. బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న నిర్మల్ జిల్లా సీడీపీవో నాగమణి.. అంత్యక్రియలకు హాజరయ్యారు. రూ.10 సాయం అందించారు. మండల అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ప్రసూనాంబ, అంగన్‌వాడీ టీచర్లు శ్యామల, గంగామణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం

ఎదులాపురం, ఏప్రిల్ 24 : జిల్లా బాల కేంద్రంలో కూచిపూడి, జానపదం, గాత్ర సంగీతం, వాయిద్య సంగీతం తబల, పియానో, హార్మోనియం, కంజీర, డోలక్, చిత్రలేఖనం, హిందుస్తానీ, క్రాఫ్ట్‌లో ఏడాది పాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని బాల కేంద్రం పర్యవేక్షకుడు మిట్టు రవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల26 నుంచి జూన్ 5 వరకు ఉదయం 8 నుంచి 10 వరకు, సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు తరగతులు ఉంటాయని పేర్కొన్నారు. వివరాలకు 97036 86368 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

ఉట్నూర్ రూరల్, ఏప్రిల్ 24: మండలంలోని పులిమడుగు సమీపంలో బుధవారం ద్విచక్రవాహనం అదుపు తప్పి బోల్తాపడిన సంఘటనలో ఒకరు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ద్విచక్రవాహనంపై మానిక(30),భర్త శేఖర్ (36), కుమారుడు ఆదిత్య (5) సంవత్సరాలు నేరడిగొండ నుంచి ఉట్నూర్ వైపు వస్తున్న క్రమంలో పులిమడుగు గ్రామ సమీపంలోని మూల మలుపు వద్ద అదుపుతప్పి పడిపోవడంతో మానిక అక్కడికక్కడే మృతి చెందింది. శేఖర్‌కు గాయాలు కాగా, ఆదిత్యకు చేతు విరిగింది. స్థానికులు అంబులెన్స్‌లో క్షతగాత్రులను ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు.

## బీజేపీని ఓడించండి



మాట్లాడుతున్న సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకుడు జగన్‌సింగ్

ఎదులాపురం, ఏప్రిల్ 24 : కార్పొరేట్ వర్గాలు అదాని అంబానీలకు అనుకూలంగా పనిచేస్తూ, భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకుడు జగన్‌సింగ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం పార్లమెంటరీ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు కొడుప సురేశ్, బుచ్చిరాం, చిన్నుపటేల్, నాగోరావ్, సోనేరావ్, కైలాస్, మడావి రేణుక, వనిత, సావిత్రి, సోనాబాయి తదితరులు ఉన్నారు.

## కరెంట్ కోతలు తగ్గించండి

ఉట్నూర్, మార్చి 24 : వేసవికాలంలో విద్యుత్ కోతలు పెరిగిపోయాయని వాటిని తగ్గించాలని పెర్కగూడ, ఎక్స్‌రోడ్ గ్రామస్తులు జాదవ్ జగదీశ్, రవికుమార్, సభనాలు డిమాండ్ చేశారు. బుధవారం ఉట్నూర్ డివిజన్ ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ శ్రావణ్‌కు వినతిపత్రం సమర్పించారు.

## ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేయాలి

బోథ్, ఏప్రిల్ 24 : బోథ్ నియోజకవర్గం పరిధిలోని పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్లకు ఈనెల 25 నుంచి మే 8 వరకు స్లిప్పులు పంపిణీ చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఖుష్బూ గుప్తా సూచించారు. బుధవారం బోథ్‌లోని ఆర్‌వో కార్యాలయంలో తహసీల్దార్లు, రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. 302 పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లుకు బీఎల్‌వోలు ఇంటింటికి తిరిగి స్లిప్పులు అందిస్తారని ఆర్‌వో తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★సాయిచంద్ర మోటార్స్ హీరో షోరూం నిర్మల్‌లో పనిచేయుటకు సేల్స్& సర్వీస్ సూపర్‌వైజర్స్ కావలెను. కనీసం 1 సం||అనుభవం కలిగి సిస్టమ్ నాలెడ్జ్ ఉండాలి. సంప్ర|| సెల్: 6309840030, 6281639325
NTZ-324854
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్. 6K. Ph: 9640258899, 9640468899.
NT-311831-All

CHANGE OF NAME
I,POTHANNAGARI SHEKAR (Old name) Resident of Plot No:303, Rose wood Enclave Gollapet Cross Road,Nirmal,Dist:Nirmal 504106, T.S. Hereby Declare That, I Have Changed My Name as POTHANNAGARI SHEKAR RAO (New name)

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆదిలాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677